## స్వేచ్ఛా కవిత్వపు బావుటా నెగురవేస్తూవున్న
## వరిష్ఠ కవి, రచయిత,విశ్లేషకులు

# ఆచార్య మాదిరాజు రంగారావు



తుమ్మూరి రాంమోహన్ రావు

సహస్ర చంద్ర దర్శనానంతరం కూడా నిత్యకవిత్వోపాసన చేస్తున్న నిశిత పరిశీలనా శీలి ఆచార్య మాదిరాజు రంగారావు.నిరంతరం మార్పులకు లోనౌతున్న సమకాలీన సమాజాన్ని తన కవిత్వంలో ప్రతీకాత్మకంగా ప్రదర్శిస్తున్న ప్రయోగవాది ఆయన. డా.ముదిగొండ శివప్రసాద్ గారన్నట్లు

'పౌరాణిక సాహిత్యానికి భరతవాక్యం,
ఆధునిక సాహిత్యానికి నాందీ ప్రస్తావన
ఈ ఎనుబది ఐదేండ్ల సాహిత్యర్షి'

ఇటీవల జరిగిన తెలుగు మహాసభలనుద్దేశించి రాసిన పద్యాలు ఆయనకు గల తెలంగాణ మట్టిమీద ప్రేమను చాటుతాయి.

మా తెలంగాణ ఉద్యమ మాన్య చరిత
వివిధభాషల సంస్కృతి విభవ నిలయ
నిఖిల జగతికి ఆదరణీయమగుచు
ఇంద్ర ధనుసును తలపించు పీఠభూమి
హైదరాబాదు సంస్థాన హారరత్న
ఈ తెలంగాణ ప్రాకృత స్నేహసీమ
ప్రజల స్వాతంత్ర్య కాంక్షతో ప్రభవ రూప
రాష్ట్ర భావతరంగిక రాగరమ్య
భాగ్య రాష్ట్రమ్ముగా



తన అస్తిత్వము రూపుదిద్దుకుని
చిత్తంబందు స్వేచ్ఛాశయా
నినదంబెంతయు శాంతి తేజమున
అనీకాంశుత్యాగాలతో
కనిపించెన్ ఒక రేణు అందరని
ఏకాక్షర చైతన్యమై
విన సొంపైనది రామ వచ్చినది భావిన్

ఆచార్య మాదిరాజు రంగారావు గారు జన్మించింది ఖమ్మం- జిల్లా ఎల్లందు మండలంలోని పండితాపురంలో 6 అగస్టు 1935 న.కాకతీయ విశ్వ విద్యాలయంలో తెలుగు సంస్కృత బోధనాచార్యులుగా 1968 నుండి 1995 వరకు పని చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి 1962 లో తెలుగు సాహిత్య విద్యార్థిగా ఎం.ఏ చేశారు.1966 లో కవిత్రయ కవిత్వం పై పరిశోధన చేసి పిహెచ్.డి పట్టాపొందారు.1969లో సంస్కృతం లో ఎం.ఏ చేశారు.

వీరి సాహిత్య కృషి బహుముఖీనంగా సాగుతూ వస్తున్నా వీరి ప్రత్యేకత స్వేచ్ఛా కవిత్వం.

కుందుర్తి లాంటి వారు తొలి దశలో
వచనకవిత్వానికి నాందిగా నిలిచినా
నాటినుంచి నేటి దాకా ప్రతీకాత్మక
దీర్ఘ కవితలను వెలువరిస్తూనే
ఉన్నారు.మానవీయం, ముక్తధాత్రి-
,వియత్నాం,పడగెత్తిన ఉదయం,
అమృతలిప్తలు-ఆనందఘని
వంటివి అనేకంగా పుస్తకాలు
వచ్చాయి.

ఆదర్శం,తాత్వికం,ప్రతీకాత్మకం,-
భావాత్మకం,మనోవైజ్ఞానికం,సామ-
యికం,సామాజిక విషయాలు వీరి
కవితా వైవిధ్యాలు.క్రాస్ ఫైర్ లాంటి
వచన కవితా కావ్యాలు రచించారు.
ముక్తకాలు రాశారు.వీరి వచన
కవితా శైలి విలక్షణమైనది.శబ్దం
మీద వీరి అధికారం అసామాన్యం.
వీరివి కొన్ని కవితా ఖండికలను
చూస్తే తెలుస్తుంది.

**'నా శిరస్సు ఆకాశం వలె అందని**
**ఎత్తులో ఉంది**
**నా పాదాలు నదీ తరంగాల వలె**
**ఒకచోట నిల్వ లేకున్నాయి**
**నా మనస్సు గాలివలె వెలుగులన**
**అంతటా ఆడుతుంది**
**నా చూపు పక్షివలె కత్తివలె ది-**
**క్కులలో దూసుక పోతుంది'**

-స్వేచ్ఛా కవిత్వం 1

**ఆర్తి నుండి చైత్రం వలె మనస్సు**
**ముక్తమౌతుంది**
**నవ సమాజ శక్తులతో జీవన**
**రుచి పొందుతుంది**

**అవని ఫాలతలం పై శ్రమజీవి**
**భవిష్య రేఖతో**
**పరిణామ చరిత్రలో శాంతి**
**ఖండం మొదలవుతుంది**

-ప్రజాస్వామ్య బింబం (క్రాస్ ఫైర్




నుండి)

ఉదార ప్రజాస్వామ్య నిర్దిష్టమైన
కావ్యం క్రాస్ ఫైర్.

స్వేచ్ఛగా కవిత్వమనేది వచన
పద్యం,వచన గేయం ,ముక్తచ్ఛం-
దం,వచన గీతం,స్వచ్ఛందకవి-
త్వం,వచన కవిత్వం మొదలైన వాటి
పరిమితుల్ని అంతర్భవించుకున్న
విస్తృత రూపం.

డా.మాదిరాజు రంగారావు కవిత్వం
ఆధునికయుగంలో అనివార్యం-
గా కనిపించే నిరంతర పరిణామ
శీలంతో పరివర్తన లక్ష్యంతో
సాగుతుంది.

వీరు పరిశోధన గ్రంథం "కవిత్ర-
యం సృజనకారుల శిల్పం"

వీరి ఇతర రచనలు స్వేచ్ఛా కవి-
త్వం,నవలా స్వరూపం,పరిశోధనా
స్వరూపం,అధికారభాష,అనువాద
కళ, శ్రీ శ్రీ మహా ప్రస్థానం - సమా-
లోచనం, దాశరథి పునర్నవం-
సమాలోచనం,సమదర్శిని,ఆలో-
కనం -సాహిత్య వ్యాసాలు,సృజన
దృష్టి -మానవీయ భావన,సాహిత్య
వ్యాసాలు,సృజన చేతన-కల్ప వృక్షం
వంటి అనేక విశ్లేషణాత్మక రచనలు
చేసిన వీరి పాండిత్య ప్రకర్ష అసా-
మాన్యమైనది.

అంతేకాదు UGC వారికోసం
రాయప్రోలు సుబ్బారావు సంపాదక-
త్వంలో వెలువడిన మహాభాగ-
వతం,ఖండనాలు లక్ష్మీరంజనం
గారి సంపాదకత్వాన వెలువడిన
మహాభారత గ్రంథాల సంపాదక
వర్గ సభ్యుల్లో ఒకరిగా పనిచేశా-
రు.

UGC వారికోసమే వచన-
కవిత్వంలో ప్రజాస్వామ్య సిద్ధాం-
తము ,జాతీయ సమైక్యత అనే
ప్రాజెక్టు,స్వాతంత్ర్యానికి వచన
కవిత్వంలో జాతీయ, అంతర్జా తీ-
య,మానవతా ధోరణులు అనే ప్రా-
జెక్టు కోసం పని చేశారు.

వీరి పలు పరిశోధనాత్మక,-
విశ్లేషణాత్మక వ్యాసాలు స్వతంత్ర,-
భారతి,నవత,స్రవంతి,జయంతి,-
వాఙ్మయి,మూసీ,ఆంధ్రప్రభ,ఆం-
ధ్రభూమి వంటి పలు పత్రికలలో
ప్రచురితమయ్యాయి.

1992 ఉత్తమ అధ్యాపక పురస్కారం
రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందారు.
తెలుగు విశ్వవిద్యాలయం నుండి
1993 లో ఉత్తమ ఆధునిక కవి-
త్వానికి సాహిత్య పురస్కారం
పొందారు.1970 లో స్థాపించిన
రసధున సాహితీ పరిషత్తుకు వ్యవ-
స్థాపక లు మరియు సంపాదకులు
కూడా.

ఈయన అంతరంగం విశ్వనాథ
బహిరంగం శ్రీశ్రీ. స్త్రీవాదం దళిత
వాదం, మైనారిటీ వాదం, ఉప
ప్రాంతీయవాదం, శ్రామిక వాదం,
అంతర్జాతీయ ఉగ్రవాదం- ఇలా
సామాజిక పటలంపై ఏ స్పందన
వచ్చినా మాదిరాజువారి లేఖిని ఘో-
షించవలసిందే!! కవిగా మాదిరాజు
రంగారావు ఎంతటి లబ్ధప్రతిష్ఠుడో
విశ్లేషకునిగా అంతటి అంతర్ము-
ఖుడు.